ప్రజాశక్తి

శుక్రవారం 8 ఆగస్టు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు (కింద)

విద్యుత్ సౌధ వద్ద ఉద్రిక్తత

స్థలాల పరిరక్షణలో ఆర్‌టిసి నిర్లక్ష్యం

● వాంబేకాలనీ స్థలంపై శీతకన్ను ● బస్టాండ్ కోసం ఆర్‌టిసికి విఎంసి కేటాయింపు ● చేపల మార్కెట్‌కు ఎంఎల్‌ఎ బొండా ప్రతిపాదన ● తిరస్కరించిన కౌన్సిల్ ● సిపిఎం, ప్రజా సంఘాల నిరసనతో వెనకడుగు

ప్రజాశక్తి - విజయవాడ : ఆర్‌టిసి స్థలాలపై యాజమాన్యం, ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. నగరం నడిబొడ్డున ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్న వందల కోట్ల రూపాయల విలువైన నాలుగున్నర ఎకరాల విజయవాడ పాత బస్టాండ్ ఆర్‌టిసి స్థలాన్ని ప్రభుత్వం జిఒ నెంబరు 137 ద్వారా లూలూ కంపెనీకి ధారాదత్తం చేసింది. ఆర్‌టిసి స్థలాలను పరిరక్షించుకోవాల్సిందిపోయి ఉన్న స్థలాలను ఎడాపెడా ధారాదత్తం చేసుకుంటూ పోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వం.. పాతబస్టాండ్, గవర్నరుపేట - 2 డిపో, విద్యాధరపురం ఆర్‌టిసి స్థలాలను ప్రైవేటు గుప్పిట్లో పెడుతుండగా, మరోవైపు తమ స్థలాల పరిరక్షణలో ఆర్‌టిసి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ వాంబేకాలనీ ఎక్సెల్‌ప్లాంట్ వద్ద మినీ ఆర్‌టిసి బస్టాండ్ కోసం నగరపాలక సంస్థ ఎంతో విలువైన స్థలాన్ని ఆర్‌టిసికి కేటాయించింది. ఈ స్థలాన్ని కేటాయించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ ఆ స్థలంవైపు ఆర్‌టిసి అధికారులు కన్నెత్తి కూడా చూడలేదు. ఎక్సెల్‌ప్లాంట్ వద్ద బస్‌స్టాండ్ కోసం 1.02 ఎకరాలను ఆర్‌టిసిక కేటాయిస్తూ 2021 ఏప్రిల్ 17న నెంబర్ 277 ప్రకారం విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ తీర్మానించింది. రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ఈ స్థలం విలువ సుమారు రూ.10 కోట్ల వరకు ధర ఉంటుంది. మార్కెట్ విలువ ప్రకారం అందుకు మూడు రెట్లు ఉంటుంది. అయితే వాంబేకాలనీ బస్‌స్టేషన్ నిర్మాణానికి గత ఏడాది మార్చి 13న అప్పటి వైసిపి ఎంఎల్‌ఎ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా అప్పటి హోం మంత్రి తానేటి వనిత, రవాణా శాఖా మంత్రి పి.విశ్వరూప్ కూడా హాజరయ్యారు. ఇక్కడ బస్‌స్టేషన్ నిర్మాణం జరిగితే సింగ్‌నగర్‌లోని ఏడెనిమిది డివిజన్ల పరిధిలో లక్షన్నర జనాభాకు ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వస్తుంది. అంతేగాక రామవరప్పాడు వరకు ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో కీలకంగా ఉంటుంది. కానీ ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు రాజకీయ, ఇతర అన్ని రకాల పలుకుబడిని ఉపయోగించి ఈ స్థలాన్ని బస్‌స్టేషన్ నిర్మాణానికి కాకుండా చేపల మార్కెట్ కోసం కేటాయించాలని ఈ ఏడాది జూన్ 16న జరిగిన విఎంసి కౌన్సిల్ సమావేశం అజెండాలోకి 125వ అంశం కింద ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను కౌన్సిల్‌లో అధికార వైసిపితోపాటు సిపిఎం తిరస్కరించాయి. ఆర్‌టిసి బస్టాండ్ కోసం ఈ స్థలం యధావిదిగా ఉండాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఎంఎల్‌ఎ పెట్టిన ప్రతిపాదనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కౌన్సిల్ సమావేశానికి ముందు రోజున సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు ఆ స్థలం వద్ద పెద్దఎత్తున నిరసనకు దిగాయి. ఆర్‌టిసి బస్టాండ్ కోసం స్థలాన్ని ఉంచాలని, సత్వరమే బస్టాండ్ నిర్మించాలని సిపిఎం, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మాజీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు కూడా ప్రస్తుతం ఎమ్మెల్యే పెట్టిన ప్రతిపాదనను తీవ్రంగా తప్పుపట్టారు. కౌన్సిల్ ఆమోదించి, బస్టాండ్ కోసం ఆస్థలంలో అధికారికంగా శిలాఫలకం కూడా వేసిన దానిని ఎలా మారుస్తారని మండిపడ్డారు. ప్రస్తుతానికి అధికార టిడిపి నేతల నుంచి ఈ స్థలానికి ముప్పు తప్పినా భవిష్యత్తులో ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బీసెంట్ రోడ్డులోని మహంతి హోల్‌సేల్ చేపల మార్కెట్‌ను అక్కడికి తరలించే ప్రయత్నం జరిగింది. ఈ వ్యవహారంలో భారీ స్థాయిలోనే ప్రజాప్రతినిధులకు, బీసెంట్ రోడ్డు వ్యాపారులకు మధ్య డీల్ కుదిరినట్లు వార్తలు వచ్చాయి. ఏదో ఒక రూపంలో ఆస్థలాన్ని ఆర్టీసికి కాకుండా కాజేయాలనే కుయుక్తులు సాగుతున్నట్లు జోరుగా చర్చ జరుగుతోంది. ఈనేపథ్యంలో ఆ స్థలంలో ఆర్‌టిసి యాజమాన్యం బస్‌స్టేషన్ నిర్మించకపోగా, కనీసంగా దానిని పరిరక్షించుకునే ప్రయత్నం కూడా చేయడంలేదనే విమర్శలు వస్తున్నాయి. తమ ఆధీనంలోనే ఉంచుకోవాలని కనీస ధ్యాస, చిత్తశుద్ధి ఆర్‌టిసి ఉన్నతాధికారులకు లేదనే విమర్శలు వస్తున్నాయి. వాంబేకాలనీలో ఆర్‌టిసికి స్థలం ఉందనే ధ్యాస కూడా లేకుండా పోతోంది. దానిని పరిశీలించి, ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించుకునేందుకు ఆర్‌టిసి యాజమాన్యం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని, అంతేగాక ఆర్‌టిసి ఉన్నతాధికారులు వెంటనే నిధులు కేటాయించి బస్‌స్టేషన్ నిర్మాణం ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

వాంబేకాలనీలో ఆర్టీసి బస్టాండ్‌కు కేటాయించిన స్థలంలో శిలాఫలకం

దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

దేవదాయ కమిషనర్ రామచంద్ర

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు ఇంద్రకీలాద్రిపై జరిగే దసరా ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభించాలని దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశించారు. ఇంద్రకీలాద్రి మహా మంటపం ఈవో కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. దసరా ఉత్సవాలకు అన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటునట్లు ఈవో శీనానాయక్ దేవదాయ కమిషనర్‌కు వివరించారు. ఈసమావేశంలో దసరా ఉత్సవ ప్రధాన అధికారి డి.భ్రమరాంబ, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ కమిషనర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అలాగే దసరా ఉత్సవ ఏర్పాట్లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జీ. లక్ష్మీషా, దుర్గగుడి ఈ.ఓ శీనా నాయక్‌తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. దుర్గఘాట్ జాతీయ రహదారి ప్రాంతం, కనకదుర్గ నగర్ సైట్, మహా మండపం ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. మహా మండపం వద్ద ప్రసాదం క్యూ లైన్లను పరిశీలించారు. ప్రసాదాల నాణ్యత, పారిశుధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారో లేదో తనిఖీ చేశారు. అలాగే, ప్రసాదం కౌంటర్లో విక్రయిస్తున్న కవర్లను పరిశీలించారు. బయోడిగ్రేడబుల్ కవర్లను విక్రయిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

లక్ష్మీనారాయణకు అంతిమ వీడ్కోలు

పాడె మోస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, అరుణ పతాకం కప్పి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీరావు

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం సీనియర్ సభ్యులు, ఆదర్శ కమ్యూనిస్టు మాచిబోయిన లక్ష్మీనారాయణ అంత్యక్రియలు గురువారం జరిగాయి. ముందుగా సిపిఎం రాష్ట్ర నాయకులు బి.ఆర్.తులసీరావు ఆయన భౌతికకాయంపై అరుణ పతాకం కప్పారు. పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేంద్ర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో లక్ష్మీనారాయణ అంతిమ యాత్ర జరిగింది. డి.వి.కష్ణ, పలువురు నేతలు ఆయన పాడె మోశారు. ఆయన స్వగృహం నుండి మెయిన్ రోడ్డు, బోసుబొమ్మ సెంటర్ మీదుగా స్వర్గపురి వరకు అంతిమయాత్ర సాగింది. విప్లవ జోహార్లర్పిస్తూ నారాయణ ఆశయ సాధనకు పాటు పడతామని నినాదాలు చేశారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.వి.కృష్ణ మాట్లాడుతూ లక్ష్మీనారాయణ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ కూడా వద్దని తిరస్కరించి తనకన్నా లేని వారికి ఇవ్వాలని చెప్పిన మంచి కమ్యూనిస్టు అన్నారు. అంతేకాకుండా పార్టీకి నిరంతరం అండదండలుగా ఉండేవారని చెప్పారు. తన కుమారులను కూడా మంచి మార్గంలో తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, ఆనందరావు, జెట్టి వెంకటేశ్వరావు, సీనియర్ నాయ కులు జి.వెంకటరత్నం, ఎస్.నాగేశ్వరరెడ్డి, ఎస్వీ భద్రం, సాంబారు వెంకటేశ్వరరావు, ఎన్.మధు, బలగాని వెంకటేశ్వరరావు, ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు

(మిగతా 2లో)

నేడు ఎస్‌ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : పౌరుల ఓటు హక్కును హరించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)ను వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం 11 గంటలకు సిపిఎం ఆధ్వర్యాన నగరంలోని అలంకార్ సెంటర్ ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమం జరుగుతుంది. ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఎస్‌ఐఆర్‌ను నిరసిస్తూ జరిగే ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పాల్గొంటారు.

డాక్టర్ సమరం రచనలు విజ్ఞానదాయకం : మంత్రి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం రచించిన పుస్తకాలు అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞానాన్ని, శాస్త్ర పరిజ్ఞానాన్ని అందించేలా ఉంటాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సెక్స్ సాహిత్యాన్ని అందరికీ అర్థమయ్యే రీతిలో వివరిస్తూ ఆయన రచించిన గ్రంథాలు ఎంతోమంది జీవితాలకు ఉపయోగపడ్డాయన్నారు. డాక్టర్ సమరం రచించిన "కాంప్రహెన్సీ కాంపినియన్ టు సెక్సాలజి ఫర్ ఆల్ ఏజెస్ అండ్ జెండర్స్" అనే 218వ పుస్తకాన్ని మంత్రి సత్యకుమార్ విజయవాడలోనే నాస్తిక కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభలో మంత్రి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో సెక్స్ గురించి మాట్లాడడానికి ప్రజలు ఇంకా బిడియ పడుతూనే ఉన్నారని, అనేక అనుమానాలు అపోహలతో గహస్థ జీవితాన్ని ఇంకా పూర్తిగా అవగాహన చేసుకోలేకపోతున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రముఖ సైకీయాట్రీస్ట్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషి పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్, చిత్రంలో సమరం, ఇండ్ల, ఢిల్లీరావు తదితరులు

మధురానగర్ - వాంబేకాలనీ మధ్య ఆర్‌యుబి నిర్మించండి

రైల్వే మంత్రికి ఎంపి శివనాథ్ వినతి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని మధురానగర్ – వాంబేకాలనీ మధ్య ఆర్‌యుబి నిర్మాణం అంశాన్ని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అశ్విని వైష్ణవ్‌ను పార్లమెంట్లోని ఆయన కార్యాలయంలో ఎంపి శివనాథ్ కలిసి పూర్తిగా రైల్వేశాఖ నిధులతో దీనిని నిర్మించేందుకు త్వరగా అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రెండు లైన్ల రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌ఒబి) నిర్మాణంపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపి తెలిపారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.

రిటైరైన ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయండి : ఉప్పులేటి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో రిటైరైన ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైరై సంవత్సరమైనా ఇంతవరకు గ్రాడ్యుటీ, ఇఎల్ ఎన్‌క్యాష్‌మెంట్, జిపిఎఫ్ రాక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిఆర్‌సిని నియమించి ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఎలను విడుదల చేయాలని కోరారు. సిఎం చంద్రబాబు చొరవ తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

ఠాగూర్ వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రంథాలయంలో గురువారం రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన రచనలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను విద్యార్థినీ విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్.ఎస్.ప్రసాద్, సిబ్బంది కె.కృష్ణ ప్రణీత, డి.మానస పాల్గొన్నారు.

శాతవాహన కళాశాల పరిరక్షణే ధ్యేయం : ఆలపాటి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శాతవాహన కళాశాల సజావుగా సాగేందుకు పటిష్ట పరిచేందుకే ఉన్నానని, కబ్జా చేసేందుకు కుట్రలు చేసినట్లు తన మీద తప్పుగా ప్రచారం జరిగిందని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని కళాశాల నిర్వహించే దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. దీనిపై ఎలాంటి వివరణకైనా సిద్ధంగా ఉన్నానన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్న వంకాయలపాటి శ్రీనివాస్ తనను చంపుతానని బెదిరించినట్టుగా పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలపాటి పలు వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో సొసైటీ అధ్యక్షులు పిన్నమనేని కష్ణమోహన్, ఉపాధ్యక్షులు వి.సాంబి రెడ్డి, కోశాధికారి యార్లగడ్డ రాజేష్, పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు ఓట్ర. శ్రీనివాసరావు, కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్, ఉపాధ్యక్షులు వల్లూరు నాగబాబు, రవి కిరణ్ పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవంలో కవి సమ్మేళనం

ప్రజాశక్తి - విజయవాడ : భారతదేశ సాంస్కృతోద్యమ చరిత్రలో చేనేతకు అద్వితీయమైన చరిత్ర వుందని, బట్ట కట్టడం నేర్పిన కళాకారులు చేనేతలని పలువురు వక్తలు అన్నారు. లబ్బీపేటలోని పద్మశాలీయ కళ్యాణ మండపంలో గురువారం అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 11వ జాతీయ చేనేత దినోత్సవం జరిగింది. ఈకార్యక్రమంలో 'చేనేత కళా వెలుగులు' అంశంపై కవి సమ్మేళనం జరిగింది. ఈసమ్మేళనంలో తుమ్మ జనార్దన్, అనిల్ కుమార్ దార్వేముల, తుమ్మల స్నిగ్ధమాధవి, మురుగుడు శ్రీహరి, గోలి మధు, యేమినేని వెంకటరమణ, పాటిబండ్ల కవిత, వీరస్వామి గౌడ్, గడ్డం విజయారావు, కవి దాసు చేనేత ప్రాధాన్యతను, కళా నైపుణ్యాన్ని తెలియజేస్తూ తమ కవితలను చదివారు. గాయకుడు అల్లక తాతారావు చేనేత జీవనచిత్రాన్ని తెలియజేసే పాటలు పాడి వినిపించారు. కవితాగానం చేసిన కవులందరినీ నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, కార్యదర్శి సూరేపల్లి రవికుమార్, కొలను కృష్ణ, నీలి కనకదుర్గాప్రసాద్ పాల్గొన్నారు. మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ కవి సమ్మేళనం నిర్వహించారు.

లక్ష్మీనారాయణకు అంతిమ వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

వెంకయ్య, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు, జీవన్‌బాబు, టిడిపి నాయకులు గుల్లపల్లి రామకష్ణ తదితరులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రికి నేత్రాలు దానం

లక్ష్మీ నారాయణ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. లయన్స్ క్లబ్ సహకారంతో విజయవాడ ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రికి చెందిన నిపుణులు నేత్రాలు సేకరించారు. లక్ష్మీనారాయణ చనిపోయి కూడా కంటి చూపులేనివారికి తన నేత్రాలతో చూపును ప్రసాదించేందుకు కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ప్రతినిధులు కొమ్మినేని రాజేష్ ఖన్నా, చలమాల శంకరరావు, దూబకుంట్ల జ్వాల నరసింహారావు కొనియాడారు.

ఒరిజినల్ స్థలం డాక్యుమెంట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన యామర్తి వెంకటేశ్వర్లు తండ్రి యామర్తి గోపయ్య కు చెందిన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామ రెవెన్యూ పరిధిలోని డాక్యుమెంట్ నెంబర్ 3476/2009, సర్వే నెంబర్ 69/1A లో 145 చ గ జగ్గయ్యపేట సబ్ రిజిస్టర్ అయినటువంటి ఒరిజినల్ డాక్యుమెంట్‌లు ఆగస్టు 6వ తేదీ జగ్గయ్యపేట లో బ్యాంకు పని నిమిత్తం బైక్ పై వెళ్తుండగా ఒరిజినల్ డాక్యుమెంట్లు గల సంచి జారి పడిపోయినది. ఎవరికైనా దొరికిన యడల 9032055824, 8465085358 ఫోన్ నెంబర్ లకు తెలియజేయగలరు.

ఇట్లు
యామర్తి వెంకటేశ్వర్లు తండ్రి గోపయ్య,
చిల్లకల్లు గ్రామం, జగ్గయ్యపేట మండలం
ఎన్టీఆర్ జిల్లా. సెల్ నెం: 9032055824.

THE VIJAYAKRISHNA SUPEBAZAR

VIJAYAWADA

RENT ADVERTISEMENT

Applications are invited for one godown and shop for Rent .

1. 250 sft shop of asbestos roof (MG Road facing) with starting rent of Rs. 21000/-
2. 500 sft godown asbestos roof (inside SUPERBAZAR) with starting rent of Rs. 25000/-

Following conditions have to be fulfilled

1. Highest rent quoted will be considered
2. Tenents should not conduct business similar to the VKSB.
3. Other conditions as per agreement
4. Applications should reach on or before 19/08/2025 5pm to

MD, Vijaya Krishna Super Bazar. M.G Road Vijayawada.2

MD /- VIJAY KRISHNA SUPER BAZAR, VIJAYAWADA

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (జూనియర్ విభాగం) గారి కోర్టులో, మచిలీపట్నం
ఇ.పి. నెం. 126/2024 ఇన్
ఓ.యస్.నెం. 316/2023

బిట్వీన్ :
గాలంకి విజయమోహన్ .... D.Hr./Plaintiff
అండ్
కవిలికట్ట అజయ్ .... J.Dr./Defendant

ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని, ఈ వారెంటు బాకీ నిమిత్తం ది. 25-8-2025 తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.ల నుండి బహిరంగ వేలం వేయబడును. సదరు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పాడుకొనదలచిన వారు, సదరు వేలంపాటలో పాల్గొని పాడుకొనవలసినదిగా ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మచిలీపట్నం ఏరియాలో వున్న బలరామునిపేటలో జెడిఆర్ గారి యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగివుండి పై నెంబరు దావా బాకీ క్రింద హామీగా జప్తుకాబడి, ఈనెంబరు వారెంటు బాకీ క్రింద వేలం కావలసిన స్థిరాస్తి వివరం. మచిలీపట్నం, 9వ వార్డులో 347.8 చ॥గ॥లు లేదా 291.48 చ.మీ. స్థలంలో డోర్‌నెం. 9/326 నెంబరు గల బిల్డింగు, సదరు బిల్డింగుకు అమర్చబడిన ఎలక్ట్రికల్ ఫిట్టింగులు మరియు యావద్విశిష్ట కలపసామానులతో మరియు మునిసిపల్ ట్యాప్ కనెక్షన్, టాయిలెట్స్ మరియు ప్రహరీగోడలు కలిగిన ఇంటికి హద్దులు :

East : House site of Satuluri Prabhudas - 48 Feet,
South : PUblic Street ... 61 Feet,
West : House site of Kumpu Ratnam - 53 Feet,
North : House site of Sarayya ... 63 Feet.

D.Hr. కిమ్మత్తు : రూ. 20,00,000/-
Amin కిమ్మత్తు : రూ. 80,00,000/-

మచిలీపట్నం
ది. 08-08-2025

యం.సాయి వెంకటరావు
D.Hr. తరఫు న్యాయవాది
మచిలీపట్నం

బ్యాంక్ ఆఫ్ బరోడా (Bank of Baroda)

బాపట్ల బ్రాంచి, 12-4-11, చరల వీధి, (ఆంజనేయ స్వామి గుడి వీధి), బాపట్ల, బాపట్ల జిల్లా, ఏపి-522101

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం

రుణగ్రహీతలు: 1. మెస్సర్స్ వి.ఎస్.కె సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ మోపిదేవి వెంకటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. 2. శ్రీ మోపిదేవి వెంకటేశ్వరరావు, (మెస్సర్స్ వి.ఎస్.కె సీ ఫుడ్స్ యొక్క ప్రొప్రయిటర్), తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. హామీదారులు: 1. శ్రీమతి మోపిదేవి జయలక్ష్మి, భర్త: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం. 24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. 2. శ్రీమతి [illegible], భర్త: శ్రీ [illegible], డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. 3. శ్రీ మోపిదేవి వెంకటేశ్వరరావు, (మెస్సర్స్ వి.ఎస్.కె సీ ఫుడ్స్ యొక్క ప్రొప్రయిటర్), తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. 4. శ్రీ మోపిదేవి రాము, తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. 5. శ్రీ మోపిదేవి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. 6. శ్రీమతి [illegible], భర్త: శ్రీ [illegible], డి.నెం. 6-10-83, [illegible], బాపట్ల జిల్లా, ఏపి-522101. 7. శ్రీమతి [illegible], భర్త: శ్రీ [illegible], డి.నెం. 41-1/14-16, [illegible], కృష్ణలంక, విజయవాడ అర్బన్, కృష్ణాజిల్లా, ఏపి-520013.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, బాపట్ల బ్రాంచి వారు మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం - ఓవర్ డ్రాఫ్ట్-52310400000040 కి చెందిన అసలు మరియు వడ్డీ, మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా తేదీ. 05-06-2025 న మీకు తిరుగు రసీదుతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. [illegible] బ్రాంచికు తిరిగి వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.03-12-2024 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు ది. 03.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం: రూ. 35,71,978.89 (అక్షరాలా [illegible] మాత్రమే) మరియు ది. 04-06-2025 నుండి వడ్డీ మరియు ఛార్జీలు, ఇతర ఖర్చులు, మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (13) నియమాను సారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేయబడినది.

ఆస్తి వివరములు:

సెక్యూరిటీ అగ్రిమెంట్ వివరాలు మరియు తనఖా పెట్టిన ఆస్తి వివరాలు మొత్తం విస్తీర్ణంతో కొలత మరియు హద్దులు క్రింది విధంగా:

గుంటూరు జిల్లా, [illegible] సబ్ జిల్లా, నిజాంపట్నం గ్రామం, గోకర్ణమఠం, నిజాంపట్నం మండలం, సర్వే.నెం. 299/4, 299/5 లో విస్తీర్ణం ఎకరా 0.16 సెంట్ల స్థలం మరియు అందులో అసెస్మెంట్ నెం. 4955, డోర్.నెం. పాత నెం.24-36, క్రొత్త నెం.25-144తో ప్లింత్ ఏరియా 82 చ.సెంట్ల మీటర్ల గల ఆర్‌సిసి ఏసి షీట్ గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనంకు హద్దులు: తూర్పు: మొదుగు వెంకట నారాయణ గారి స్థలం, పడమర: [illegible] గారి స్థలం, ఉత్తరం: మొదుగు కోటయ్య మరియు ఇతరులు, దక్షిణం: సర్కార్ రోడ్డు. పై హద్దులలో విస్తీర్ణం 775 చ.గ.ల స్థలం తో పాటు అందు గల ఆర్‌సిసి రూఫ్ షీట్ గ్రౌండ్ ఫ్లోర్, నిర్మాణాలు, సౌకర్యాలు అందులో అన్ని సౌలభ్యాలతో సహా.

తేది: 05-06-2025
ప్రదేశము: బాపట్ల

అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

IN THE COURT OF THE HON□BLE XI ADDITIONAL DISTRICT JUDGE, KRISHNA DISTRICCT, AT GUDIVADA
O.S.No. 35 OF 2024

Between:
M/s Cargill India Private Limited ....Plaintiff
And
M/s Sri Surya Aqua Feeds and Needs, and others ... Defendants

To
1. M/s Sri Surya Aqua Feeds and Needs, D.No. 6/21, Sivalayam Street, Near Panchayat Office, Koduru, Krishna District□521328. Andhra Pradesh, Represented by its Proprietor Mr.Yeluri Harinadh Babu....Defendant No.1
2. Mr.Yeluri Harinadh Babu, Proprietor, M/s Sri Surya Aqua Feeds and Needs, D.No. 6/21, Sivalayam Street, Near Panchayat Office, Koduru, Krishna District □ 521328. Andhra Pradesh. Also at: 12-112, Deenadayalu Road, Nagayalanka, Krishna District, Andhra Pradesh □ 521 120.
... Defendant No.2

Please take notice that the above named Plaintiffs had filed a suit against the Defendants seeking RELIEF OF RECOVERY OF MONEY BY FORCLOSURE OF MORTGAGE DEED. In the above mention matter The Hon□ble Court was pleased to order paper publication in Prajashakthi daily news paper, Krishna District Edition against Defendant No.1 and 2.

You are hereby noticed to appear either in person or through an advocate with your defense at 10.30 a.m., on **02/09/2025**, failing which the Suit will be heard and determined ex-parte in your absence.

(By order of the Hon□ble Court).

V.Basava Raju, TS 112/07,
S.Keshava Rao,
B.Peddirajulu,
Reddy Bangarayya,
Advocates.
Counsel for Plaintiff.
Plot No.1, SCB No. 6-R3-007,
Sikh Road, Secunderabad □ 009.
Cell : 99891 44441

ORDER 20 RULE 18 CPC
ORDER 26 RULE 13 CPC AND U/S 151 CPC NOTICE
IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), GUDIVADA
I.A. 145/2023 IN O.S. 680/2003

Between:
Jasti Venkateswara Rao (died) & 3 others
.... Petitioners
And
Jasti Purna Chandra Rao (died) & Others
.... Respondents

R2 : Jasti Raghavendra Rao, S/o Late Venkata chalapathi, Hindu, aged abut 70 years, Retired Employee R/o C-146, IDPL Town Ship, Bala Nagar, Hyderabad, Rangareddy District, Telangana State.

R3 : Jasti Gopi Krishna S/o Late Narasimha Rao, Hindu, aged about 42 years, Private Employee, R/o Plot No. 75 beside water Tank, Seetharampuram Colony, Penamaluru, Krishna District, Vijayawada- JCJC

R4 : Jasti Rama Krishna, S/o Late Narasimha Rao, Hindu, aged about 40 years, Private Employee, R/o Plot No. 75 beside water Tank, Seetharampuram Colony, Penamaluru, Krishna District, Vijayawada- JCJC

R5 : Jasti Vijaya Rani, W/o Late Narasimha Rao, Hindu, aged 64 years, Properties R/o Plot No. 75 beside water Tank, Seetharampuram Colony, Penamaluru, Krishna District, Vijayawada- JCJC

R8 : Jasti Rambabu, S/o Late Purna Chandra Rao, Hindu, aged 58 years, Properties, R/o Penamaluru Village, Vijayawada, Krishna District, Vijayawada JCJC

యీ నెంబరు దావాలో IA 145/2023 లో 2 to 5 మరియు 8వ రెస్పాండెంట్లుకు Order 20 Rule 18 CPC, Order 26 Rule and 4/S 151 CPC నోటీసు నిమిత్తం ది. 25-8-2025వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు 2 to 5 మరియు 8వ రెస్పాండెంట్లు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయటమైనది.

వాయిదాతేది : ది.25-8-2025

గుడివాడ
ది. 4-8-2025

గౌరి రాంబాబు,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్,
సెల్ నెం.: **94408 83907.**

స్వామినాథన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లిలోని బత్తుల ఆంజనేయులు భవనంలో హరిత విప్లవ ఆధ్యుడు ఎంఎస్ స్వామినాథన్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా రైతుసంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హరిత విప్లవం ద్వారా ఆయన జాతీయ కమిషన్ అధ్యక్షుడిగా అనేక విలువైన సూచనలు చేశారన్నారు. ముఖ్యంగా రైతులకు సేద్యం చేయటానికి ప్రభుత్వాలు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాగునీటి సౌకర్యాన్ని సవ్యంగా ఇబ్బందులు లేకుండా అందించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, అధిక సబ్సిడీ కల్పించాలని సూచించారన్నారు. బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసు అజయ్ ఘోష్, సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు శివరాం ప్రసాద్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన్‌రావు పాల్గొన్నారు.

చేనేత కార్మిక దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని కాజలో గురువారం జాతీయ చేనేత కార్మిక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు కోదాటి నారాయణరావు నాయకత్వంలో చేనేత కార్మికులు తమ సమస్యలపై నినాదాలు చేస్తూ ప్రదర్శనగా తరలి వెళ్లి సెంటర్లోని మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్. బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలదండలు వేసి తమ సమస్యల పరిష్కారించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక జిల్లా అధ్య క్షులు కోదాడ నారాయణరావుతో పాటు చేనేత కార్మి కులు చిరందాస్ సత్యనారాయణ, నందం శ్రీనివా సరావు, కోదాటి సుధాకర్, కోదాటి కనకదుర్గారావు పాల్గొన్నారు.

12న ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పడంతో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పోలినాయుడు పిలుపునిచ్చారు. గురువారం నాగాయలంకలో భగత్ సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రకటించిన శ్రీ శక్తి మహిళా ఉచిత బస్సు పథకం సందర్భంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతారని ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడు వెళ్ళబోసుకొనేందుకు 12వ తేదీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద రూ 25 వేలు ఇచ్చి ఆదుకోవాలని, ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై విధించిన యాక్ట్ తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యోహాన్, ఆనంద్, కార్తీక్, అశోక్ దామోదర్‌రావు, సంజీవరావు పాల్గొన్నారు

పసుపు, అరటి పంటల సాగుపై శిక్షణ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం కృష్ణా జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు పసుపు, అరటి సాగు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం (లామ్ ఫారం) శాస్త్రవేత్తలు డాక్టర్ తనూజ ప్రియా, డాక్టర్ నాగలక్ష్మి , డాక్టర్ క్రాంతి రేఖ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. జ్యోతి హాజరయ్యారు. తొలుత డా. తనూజ ప్రియా పసుపు సాగుపై కీలక అంశాలను వివరించారు. మంచి దిగుబడి కోసం మెరుగైన రకాలను ఎంచుకోవాలనీ, నాటే ముందు విత్తన శుద్ధి చేయడం ద్వారా ఆకుమచ్చ తెగులు, దుంప కుళ్లను నివారించవచ్చుని సూచించారు. నీటి, ఎరువుల నిర్వహణపై రైతులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. డాక్టర్ నాగలక్ష్మి కంద అరటి పంటల సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ యాజ మాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి జ్యోతి మాట్లాడుతూ పసుపు పంటకు బీమా ప్రీమియం చెల్లింపు గడువు ఈ నెల 14వ తేదీతో చివరి అని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి జై కీర్తి , నడకుదురు గ్రామ రైతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వరదలు, విపత్తులపై అవగాహన

ప్రజాశక్తి-నాగాయలంక : గన్నవరంకు చెందిన ఎన్‌డిఆర్ఎఫ్ 10 వ బెటాలియన్‌కు చెందిన అధికారులు నాగాయలంక మండలంలో గల ఎదురుమొండి, నాచుగుంట ఈలచెట్లదిబ్బ గ్రామాల్లో ప్రకృతి విప త్తులపై అవగాహనా సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరదలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సింథటిక్ స్లీపింగ్ మాట్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వీరాంజనే యప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ కమలేశ్ సింగ్ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : పిల్లలు పుట్టడంలేదని భర్త, అత్తంటివారి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామానికి చెందిన ఒడుగు స్వాతిని పల్లెపాలెం గ్రామానికి చెందిన కుమారస్వామికి ఇచ్చి మూడు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. అయితే పిల్లలు పుట్టడం లేదని భర్త, అత్తమామలు వేధించడంతో వేధింపులు తట్టుకోలేక బుధవారం రాత్రి ఒడుగు స్వాతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. కృత్తి వెన్ను ఎస్ఐ పైడిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు .

నాటు తుపాకులు కలిగి ఉంటే చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల శాంతియుత జీవనానికి భంగం కలిగించేలా, ఎదుటివారికి హాని కలిగించే లైసెన్స్ లేని నాటు తుపాకులు లేదా అనుమతులు లేని ఆయుధాలను కలిగి ఉన్న, వినియోగించిన అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు హెచ్చరించారు. ఎవరైనా జంతువులను వేటాడేందుకు గాని, తోటి వారిని బెదిరించే ఉద్దేశంతో నాటు తుపాకులు, లేదా లైసెన్స్ లేని తుపాకులు కలిగి ఉంటే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందన్నారు. అలాగే వీటికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసి ఉంటే వెంటనే ఎస్పీ సెల్ నంబర్ 9440796400కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

పదోన్నతి పొందిన వారిని అభినందిస్తున్న ఎస్‌పి

ఇద్దరికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇద్దరు ఏఆర్ కానిస్టేబుళ్ళకు, హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ గురువారం జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఉత్తర్వులు జారీ చేశారు. పదో న్నతి పొందిన కానిస్టేబుల్ ఉద్దేశించి ఎస్పీ మాట్లా డు తూ పదోన్నతి పొందిన వారు పోలీస్ శాఖలో మరింత నిబద్ధత కలిగి విధులు నిర్వర్తించాలన్నారు. పదోన్నతి పొందిన వారిలో కె. నాగరాజు, జె ఎస్ ఆర్. ప్రసాద్ లు ఉన్నారు.

హోంగార్డు కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బంటుమిల్లి పోలీస్ స్టేషన్ లోవిధులు నిర్వర్తిస్తూ మరణించిన హెూంగార్డ్-503 ఎల్. రవిబాబుకు జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న హెూంగార్డ్స్ అందరి ఒక రోజు వేతనాన్ని సేకరించి మొత్తం 3,79,140 రూపాయలు చెక్కును జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు మృతి చెందిన హోం గార్డు సతీమణి రజినీ దేవికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాఖాపరంగా రావాల్సిన ప్రయోజనాన్ని త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

తల్లిపాలతో బిడ్డలకు ఆరోగ్యం

అవనిగడ్డలో...

చల్లపల్లిలో...

గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆరు నెలలలోపు చిన్నారులకు తల్లిపాలు పట్టించడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగ ఉంటారని ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ గోపాలకష్ణ అన్నారు. మండల పరిధిలోని యార్లగడ్డ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎం జయశ్రీ గర్భవతులకు, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాలు పట్ల అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టడం, 6 నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు పట్టాలన్నారు. తలిపాలు పట్టడం వలన బిడ్డ శారీరకంగా, మానసికంగా మంచిగా ఎదుగుతారని ఎంఎస్‌కె రేవతి అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్, విజయ కుమారి జి. వాణి తల్లులు బాలింతలు గర్భిణీలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు .

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. గురువారం ప్రాజెక్టు కార్యాలయం వద్ద నుండి సిడిపిఓ పి శేషు కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తల్లిపాలు బిడ్డకు అమతం లాంటివని తల్లిపాల ద్వారానే బిడ్డకు రోగ నిరోధక శక్తి ఆరోగ్య వంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని ప్రతి ఒక్కరూ తమ బిడ్డలకు తల్లిపాలు పట్టించాలంటూ నినాదాలు చేశారు. సూపర్వైజర్ రత్నమాల ప్రాజెక్టు ఏ నాగమణి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రె పాలు అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి మేరీ అన్నారు. మండలంలోని కవుతరం సెక్టర్ పరిధిలో అంగన్వాడి కేంద్రం వద్ద ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ తల్లిపాలలో వ్యాధి నిరోధక అధికంగా ఉంటుందని, కావున ప్రతి తల్లి బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. మురళి ట్రస్ట్ కన్వీనర్ కీర్తన, గర్భవతులు, బాలింతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

సదస్సులో డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నలందా కళాశాల, సేఫ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం 'డ్రగ్స్ రహిత సమాజం- మన అందరి లక్ష్యం' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. నగరంలోని నలందా కళాశాలలో జరిగిన ఈ సదస్సులో ముందుగా కళాశాల విద్యార్థులు 'మత్తు పదార్థాలు - దుష్పరిణామాలు'పై వాటిక ప్రదర్శించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మాదక ద్రవ్యాల ప్రమాదం పెరిగిపోతోందన్నారు. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకు పరిమితమైన మత్తు పదార్థాల అలవాటు ప్రస్తుతం యూనివర్శిటీలు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉజ్వల భవిషత్తు ఉన్న యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను ఫణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిమ్స్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదేళ్ల నుండి 75 ఏళ్ల వయస్సు వారి వరకు మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు తేలిందన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. సేఫ్ కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి మాట్లాడుతూ విద్యా సంస్థలను కేంద్రంగా చేసుకుని అక్రమ వ్యాపారం సాగుతోందన్నారు. సిగిరెట్లు, చాక్లెట్ల రూపంలో అమ్మకాలు సాగుతున్నాయన్నారు. వీటి వినియోగం పెరిగితే సమాజం తిరోగమనంలో పయనిస్తుందన్నారు. సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, సేఫ్ సభ్యులు అనీష్, జి.వాణి, ఉషారాజాగా, పి,విజయ, జాతీయ సేవా పథకం సమన్వయకర్త వి.వెంకటేశ్వరరావు, ఎన్‌సిసి అధికారి కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి

పెయింట్ యువర్ క్రియేటివిటీ పోటీ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో హాబీస్ క్లబ్ ఆధ్వర్యలంఓ పెయింట్ యువర్ క్రియేటివిటీ పోటీని నిర్వహించారు. దీనిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు నాలుగు ఇతివృత్తాలుగా నిర్వహించడం జరిగింది. స్థిరమైన భవిష్యత్తు, భవిష్యత్తు నగరాలు, సాంస్కృక వారసత్వం, రంగులలో భావోద్వేగాలు, డ్రాయింగ్ షీట్లు మరియు కాన్వాస్పై శక్తివంతమైన చిత్రాలను రూపొందించడం ద్వారా విద్యార్థులు తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం కమిటీ కార్యాలయంలో కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ సీఎ చిత్తా అమర్ సుధీర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణకుమార్ బహుమతులు అందజేశారు.

ఎంఇఒకు సత్కారం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం మండల విద్యాశాఖ అధికారి-1గా



బండి రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కార్యాలయంలో బండి రాజును అప్స డెమొక్రటిక్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహన్‌రావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, డివిజన్ సెక్రెటరీ సురేష్, లక్ష్మి, అనురాధ, చక్రధరరావువులు కలిసి ఘనంగా సత్కరించారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాలు : ఎంపిపి

ప్రజాశక్తి-కంచికచర్ల: పేదలు నివశించే కాలనీల్లో మౌలిక సదుపాయాలను మండలం పరిషత్ నిధులు ప్రాధాన్యత క్రమంలో

ఖర్చు చేస్తున్నట్లు ఎంపిపి షేక్ మలక్ బషీర్ అన్నారు. కంచికచర్లలో పలు కాలనీల్లో రూ.9 లక్షల వ్యయంతో పూర్తి చేసిన అంతర్గత రహదారులు, బోర్లు ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన కాలనీలో మౌలిక సదుపాయాలు వేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని కాలనీ వాసులు తన దృష్టికి తీసుకురావటంతో మండలం పరిషత్ నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల మధు తదితరులు పాల్గొన్నారు.

సిపిని కలిసిన ఎఎస్ఐలు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సర్వీసు ప్రాతిపదికన అర్హతను బట్టి 12 మందికి హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌లుగా ఉద్యోగోన్నతులు కల్పించి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో వారు గురువారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి సరిత, పోలీస్ అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా అద్యక్షులు సోమయ్య పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ ప్రారంభం

సృజన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ప్రారంభిస్తున్న సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ చైతన్య కాలేజ్ సమీపంలో సృజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8వ బ్యాచ్ కుట్టు మిషన్ ఉచిత శిక్షణను గురువారం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సజన ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరియు సమాజంలో వారు చేస్తున్న సామాజిక సేవల గురించి సౌమ్య విశేషంగా ప్రశంసించారు. సజన ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ 8వ బ్యాచ్‌లో శిక్షణ పొందే మహిళలకు ఆధునిక కుట్టు యంత్రాలు, డిజైనింగ్ టెక్నిక్‌లు మరియు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్‌లతో పాటు, స్వయం ఉపాధి కోసం అవసరమైన మార్గదర్శనం మరియు సహాయం కూడా అందించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.

కొనసాగిన వైద్యశిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గత మూడు రోజులుగా పట్టణంలోని 15, 16, 18 వార్డుల్లో శ్రీ రేణుకమ్మ వారి గుడి సెంటర్ వద్ద జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం మూడవ రోజు గురువారం పెద్ద ఎత్తున ప్రజలు వైద్య సేవలు పొందారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు 983 మంది, దంత పరీక్షలు 117 మంది చేయించుకున్నారు. జనరల్ వైద్య శిబిరంలో మొత్తం 274 మంది వైద్య సేవలు పొందారు. ఈ శిబిరంలో స్థానిక కౌన్సిలర్లు సంగెపు బుజ్జి, ఇర్రి నరసింహారావు, రామకృష్ణ, టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు పాల్గొన్నారు.

ఎంఇఒ మాలినికి సన్మానం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల నూతన ఎంఈఓ-2గా నియామకమైన టీవీ మాలినిని ఇబ్రహీంపట్నంలోని ఎంఈఓ కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వల్లెపు నరేంద్ర, వెంకటేశ్వరరావు, మనోజ్, శ్రీనివాసరావు, మునీర్, సారధి, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ పరిధిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర స్పందించారు, వార్డులలో దోమల బెడద పెరిగి ఉన్నందున దోమల వృద్ధి నివారణకు పురపాలక సంఘ నిధుల నుండి ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో సదరు ఫాగింగ్ మిషన్ దగ్గరుండి ఆన్ చేయించి వాటి పని తీరును పరీక్షించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలోని అన్నీ వార్డులలో దోమల మందు ఫాగింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రజలు కూడా వారి ఇంటి ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల వద్దిని అరికట్టుటకు వారి వంతు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.వి. శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గోళ్లమూడి సొసైటీ అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం గోళ్లమూడి సొసైటీ అధ్యక్షులుగా గాడిపర్తి శ్రీనివాసరావు నియమితులయ్యారు. శ్రీనివాసరావు గతంలో తెలుగు యువతలో, గ్రామ పార్టీ అధ్యక్షులుగా పదవులు చేపట్టారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు.

సూక్ష్మ సేద్యంపై అవగాహన పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని.. సాగునీటి వనరుల సద్వినియోగంలో భాగంగా బిందు సేద్యం, తుంపర సేద్యంపై రైతులకు అవగాహన పెంచాలని, జిల్లాలో 2024-25 వరకు 23,937 హెక్టార్లు సూక్ష్మ సేద్యం కింద ఉందని.. 2025-26లో కొత్తగా 2,200 హెక్టార్లను ఈ విధానంలోకి తీసుకొచ్చేలా అధికారులు కషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.కలెక్టరేట్ ప్రాంగణంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకం (ఎంఐపీ) కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్‌సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. సూక్ష్మ సేద్యంపై అవగాహన పెంచేందుకు రూపొందించిన కరపత్రాలను, డ్రిప్, స్ప్రింకర్, రైన్ గన్‌లకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సాగునీరు, కరెంటు వినియోగంలో 50 శాతం పొదుపుతో పాటు ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణానికి నీరు అందించడం సూక్ష్మ సేద్యంతో సాధ్యమవుతుందని.. భూసారానికి, భూ సమతుల్యతకు ఎలాంటి హానీ కలగకుండా సాగువ్యయంలో దాదాపు 40 శాతాన్ని ఈ విధానంతో ఆదా చేసుకోవచ్చన్నారు. మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, కొబ్బరి వంటి పంటలతో పాటు కూరగాయలు, పూల తోటలకు కూడా సూక్ష్మ సేద్యం బాగుంటుందని.. డ్రిప్, స్ప్రింకర్ పరికరాలకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందని వివరించారు. రైతు సేవా కేంద్రాలు, ఏపీ ఎంఐపీ కార్యాలయం ద్వారా వివరాలు పొంది, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల స్థూల జోడింపు విలువ

(జీవీఏ)లో వద్ధికి సూక్ష్మ సేద్యం విధానాలు కూడా ఉపయోగపడతాయని.. ఉపాధి హామీ పథకం సహాయంతో ఈ ఏడాది నాలుగువేల ఎకరాల్లో ఉద్యాన పంటలు వేయడం జరుగుతోందని.. ఆయా రైతులను సూక్ష్మ సేద్యం దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ.. ఎంఐపీ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జ్యోతి రమణి

వరిలో సస్యరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-పామర్రు : పామర్రుసబ్ డివిజన్ పరిధిలోగల పామర్రు, గుడ్లవల్లేరు, తోట్లవల్లూరు, కంకిపాడు మండలాలకు చెందిన విఏఏలకు డిఆర్సి మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో వరిలో సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషణ యాజమాన్యం పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్థానిక మార్కెటింగ్ యార్డ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిఆర్సి జిల్లా సమన్వయకర్త కె.జ్యోతి రమణి మాట్లాడుతూ వరిలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం గురించి వివరించారు.కెవిఎస్ ఘంటసాల శాస్త్రవేత్త కే.సుధారాణి మాట్లాడుతూ వరిలో పురుగులు, తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. కాండం తొలిచే పురుగు నివారణకు ఎకరాకు ఎఫిట్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పామర్రు వ్యవసాయశాఖ అధికారిణి పి. శివ నాగరాణి ఇతర మండలాల ఏఓలు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈనెల మూడవ తేదీన ప్రజాశక్తిలో ప్రచురించిన 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు' వార్తకు విద్యుత్ అధికారులు స్పందిం చారు. స్థానిక నారాయ ణరావు నగర్ కాలనీలో విజయవాడ ప్రధాన రహదారి నుండి గురుకుల పాఠశాలకు వెళ్లే రోడ్డు పక్కన ఒకపక్కకు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను వేశారు. స్పందించిన అధికారులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

కొత్తస్తంభం ఏర్పాటు చేసిన దృశ్యం

మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అనారోగ్య కారణాలతో ఇటీవల ఆకస్మికంగా మరణించిన యువ కుడు నందూరి నాగవేణి కుటుంబ సభ్యులను పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన వేణు తండ్రి శ్రీనివాసరావు గహ వద్దకు వెళ్లి తండ్రి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకష్ణ, పులి గడ్డ చంద్ర, రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం గన్నవరం కే.వి.ఆర్ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి అండర్ 19 బాల, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా నలుమూలాల నుండి విచ్చేసిన బాల, బాలికల్లో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు కష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి కే. ఝాన్సీ లక్ష్మి తెలిపారు. పోటీలను కే. వి.ఆర్ కిషోర్ పర్యవేక్షించగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, రామారావు, బాలకష్ణ చంద్ర శేఖర్, నాగరాజు శాంతి కిరణ్, రాంబాబు లు ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన బాలర జట్టు'లో పి ఆరిఫ్ (మచిలీపట్నం) జి. విజయ్ (గుడివాడ) జి. శ్యామ్ సుదీప్ (ఉంగుటూరు) పి. నరసింహ (జడ్. పి. బాలుర హైస్కూల్ గన్నవరం) వి. యస్. చరితేష్ (హనుమాన్ జంక్షన్)వి. శ్రీకర్ (జడ్.పి. బాలుర హైస్కూల్ గన్నవరం)లు ఎంపికయ్యారు. అలాగే బాలికల జట్టులో జి. గౌరీ స్వాతిక (గుడ్లవల్లేరు) జి. బిందు శ్రీ (గుడ్లవల్లేరు) సి. హెచ్. స్వప్న కుమారి (వీరపనేనిగూడెం) యస్. కే. జాస్మిన్ (వీరపనేనిగూడెం) వి. సుకన్య జడ్.పి (హైస్కూల్ గర్ల్స్ ప్లస్ గన్నవరం) పి. అమత (గన్నవరం) కే. శిరీష (గన్నవరం) లు ఎంపికయ్యారు. ఎంపికైన జట్లు జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాయని ఝాన్సీ లక్ష్మి తెలిపారు.

ఎంపికైన జట్లు

దైనందిని జీవితంలో వ్యాయామం అవసరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దైనందిని జీవితంలో వ్యాయా మం చాలా అవసరమని స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ఫస్ట్ బీటెక్ విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహిస్తున్న జీరో సెమిస్టర్ కార్యక్రమంలో భాగంగా గురువారం డాక్టర్ కె రామ సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాయామ సూత్రాలు నేటి తరం వారికి ఎంత అవసరమో అన్న విషయాలను చక్కటి ఉదాహరణలతో వివరించారు. మానవుడి దైనందిక జీవితంలో వ్యాయామం చాలా అవసరమని, 100 సంవత్సరాల జీవితం ఆరోగ్యంగా ఉండటం అదష్టమని అందుకు మంచి ఆహార అలవాటులు శారీరక మానసిక దడత్వం అవసరమని సూచించారు. శరీరం దఢంగా ఉండాలి అంటే శారీరక శ్రమ అవసరమని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలి అంటే మంచి ఆలోచనలు వినయ విధేయతలు కష్టపడే తత్వం క్రమశిక్షణ సమయపాలన వంటి మంచి లక్షణాలు కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

9న జస్టిస్ ఎన్వి రమణకు తెలుగు వైభవ పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణకు మండలి వెంకటకష్ణారావు తెలుగు వైభవ పురస్కారం చేయనున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలి వెంకటకష్ణారావు ఓనత్యాన్ని చాటి చెప్పేందుకే ప్రతి ఏటా ఆయన పేరుతో మండలి ఫౌండేషన్ ద్వారా తెలుగుజాతి వైభవానికి దోహదకారులైన ప్రముఖులకు మండలి వెంకటకష్ణారావు తెలుగు వైభవ పురస్కారంతో సత్కరిస్తున్నట్లు చెప్పారు.ఈ ఏడాది నిర్వహిస్తున్న కష్ణారావు శత జయంతి ఉత్సవాలు సందర్భంగా మండల వెంకటకష్ణారావు తెలుగు వైభవ పురస్కారం 2025 జస్టిస్ నూతలపాటి వెంకటరమణకు ప్రధానం చేయనున్నట్లు చెప్పారు. 9వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఈ పుష్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు బుద్ధ ప్రసాద్ చెప్పారు.

రుద్రవరం గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలంలోని రుద్రవరం డా.బి ఆర్ అంబేద్కర్ గురుకులంలో 5 వ తరగతి 6 వ తరగతి, 7 వ తరగతి అలాగే 10 వ తరగతి, జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బై పీసీలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. సీటు కావలసిన వారు కళాశాలకు వచ్చి సంప్రదించాలని, 97045 50058 నంబరులో కూడా సంప్రదించవచ్చన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామీణ ప్రాంతమైన పల్లె ల్లోనే నిజమైన క్రీడా ప్రగతి దాగి ఉన్నదని వెలికి తీస్తే దేశం గర్వించదగ్గ ఆణిముత్యాలు వెలుగు లోకి వస్తాయని గన్నవరం రోటరీ క్లబ్ అధ్యక్షులు జి.వి. రవిబాబు తెలిపారు. గురువారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో జరిగిన బాలుర వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలను చదువు తో పాటు క్రీడలలో కూడా ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించి ప్రోత్సహిస్తున్నట్లు తెలుపుతూ సద్విని యోగం చేసుకోవాలని రవి బాబు సూచించారు. ఉత్తమ క్రీడాకారులను తోడ్పాటు నందిం చేందుకు రోటరీ క్లబ్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. క్రీడాకా రులను చదువు తో పాటు వి.కే.ఆర్.కళాశాల ప్రోత్సహి స్తున్నట్లు ఉద్యోగ సంఘం నాయకులు దేవరపల్లి ఏసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ ఆటలు నిర్వహించారు.

జిల్లాస్థాయి హాకీ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-గూడూరు : కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, హాకీ కృష్ణా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో హాకీ క్రీడాకారుల ఎంపిక గూడూరు మండలం లోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. గూడూరు జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి విజయ కుమారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్ రామకష్ణ, కష్ణాజిల్లా జనరల్ సెక్రెటరీ శ్రవణం హరికష్ణ, జాయింట్ సెక్రెటరీ యోగానంద, ట్రెజరర్ పీఎస్ విటల్, గూడూరు ఆర్ఆర్ క్లబ్ సెక్రటరీ పెనుగొండ శ్రీనివాస్, గూడూరు హై స్కూల్ పిడి ఎం అరుణ, పి ఈ టి రాజేష్ లు కష్ణా జిల్లా పురుషులు, స్త్రీల హాకీ జట్టుల క్రీడాకారులను ఎంపిక చేశారు.

మహిళా హాకీజట్టు : జె వనజశ్రీ,(కెప్టెన్) ఎం.యజ్ఞశ్రీ (గోల్ కీపర్)ఎల్ రమాల్య, పి లిల్లీ గ్రేస్, పి సాహిత్య, ఆర్ లాలిత్య, కె ఇంద్రజ, పి సంజన, కె చరిష్మా, ఎం చేతన శ్రీ, వి రమ్య, సిహెచ్ నాగజ్యోతి,పి యశ్విత, ఎం. కావ్య శ్రీ, కె. లైలా, ఏ. ఝాన్సీరాణి, సిహెచ్. కీర్తన,ఏ నాగ సంజనలు ఎంపికవ్వగా స్టాండ్ గర్ల్స్ టీ కావ్య,టి కుసుమ భవాని, వి మోహనాంజలి.

పురుషుల జట్టు : ఎం భాస్కర్ రావు(కెప్టెన్) వి పవన్ కుమార్(గోల్ కీపర్)ఎస్ కె ఆర్యన్, వి మనోజ్, జి లోకి వీరబాబు, టి తరుణ్ కుమార్, బి శివ సతీష్ బాబు, ఎస్ భరత్ కుమార్, ఎస్ చరణ్, సిహెచ్ వెంకట సాయి, ఎస్ జస్వంత్ కుమార్, పవన్ కళ్యాణ్, టి ఇషాక్, వనసాయి,ఏ రవితేజ, ఎస్ కె భాష, అబ్దుల్ కరీంలు, శ్రీనివాస్ఎంపికయ్యారు.స్టాండ్ బాయ్స్ ఎం ఎఫ్ తన్వీర్, కే పవన్ తేజ, జి మహిధర్

బాస్కెట్‌బాల్ పోటీలకు కెకెఆర్స్ గౌతమ్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్ర క్రీడా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 22 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ సెలక్షన్ పోటీలకు కె.కె ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక బైపాస్‌రోడ్డు లోని కెకెఆర్స్ గౌతమ్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్‌కు ఎంపికైన ఎ.జనవి కరక్ష, ఎన్.తేజస్వి వరలిక, జి.గుణ వర్షిణి, డి.ఆరాధ్య, కె.నిష్టలను ప్రిన్సిపల్ లక్ష్మీప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదిన ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ సెలక్షన్స్‌లో తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి కోచ్ మడక సత్యఅన్వేష్ మంచి శిక్షణ ఇవ్వడం అభినంద నీయమన్నారు. వివిధ క్యాపస్‌ల ప్రిన్సిపల్స్ సత్యరామ్, జ్యోతి, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

- సదస్సులో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - గన్నవరం : నేడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోందని, బుల్డోజర్ పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. కృష్ణాజిల్లా గన్నవరం ఎన్జీవో కార్యాలయంలో యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 'అప్రకటిత ఎమర్జెన్సీ నాడు – నేడు'పై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. యుటిఎఫ్ జిల్లా నాయకులు నీలం ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ ప్రత్యక్షంగా విధించకుండానే ఎమర్జెన్సీ విధానాలు అమలు చేస్తోందన్నారు. నాడు మీసా, నేడు ఉపా చట్టం కింద వేలాదిమందిని విచారణ లేకుండా జైళ్లలో పెడుతున్నారని, వారిలో ప్రొఫెసర్ సాయిబాబా, ఉమర ఖలీద్ తదితరులు ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా భావ ప్రకటనా స్వేచ్ఛ పూర్తిగా హరించి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరీ లంకేశ్, కల్బుర్గి, గోవిందపన్సారే, నరేంద్ర దవోల్కర్‌లను హత్య చేయడమే దీనికి ఉదాహరణ అన్నారు. విశ్వ విద్యాలయాలకు స్వేచ్ఛ లేకపోవడం మరింత దారుణమన్నారు. భారత సమాఖ్య, రాష్ట్రాల హక్కులపై దాడి జరుగుతోందన్నారు. కొన్ని సుప్రీంకోర్టు తీర్పులు లౌకికవాదానికి భంగకరంగా ఉన్నాయన్నారు. గోరక్షక దళాల పేరుతో మైనారిటీలు, దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలను సంప్రదించకుండా వాటి హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తోందన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రధాని మోడీ చేయకూడని పనులన్నీ చేసుకుపోతున్నారని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన దేశ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించడం వల్ల రొయ్యల పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మణరావు

వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: వయోవద్ధుల సంరక్షణ బాధ్యత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.స్థానిక కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం విభిన్న ప్రతిభావంతుల హిజ్రాల మరియు వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన తల్లిదండ్రులు మరియు వయోవద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007, తల్లిదండ్రులు మరియు వయోవద్ధుల పోషణ మరియు సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా స్థాయి అధికారులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ చట్టం పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండడంతో పాటు సంబంధిత కార్యాలయ సిబ్బందికి కూడా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పౌరుడు వారి తల్లిదండ్రులను, పోషణను చూడవలసిన భాధ్యత ఉందన్నారు. వయోవద్ధులు ఎవరైన కార్యాలయాలకు వస్తే వారికి సరైన మార్గదర్శకం చూపించాలన్నారు. చాలా కుటుంబాల్లో నేటికి వద్ధులు నిర్లక్ష్యానికి, అగౌరవానికి, అబద్రతకు గురవుతున్నారని, ఇటువంటి దుస్థితిని నివారించడానికి ప్రభుత్వం విప్లవాత్మకమైన ప్రత్యేక చట్టాన్ని రూపొందించిందన్నారు. వయోవద్ధులకు చట్టం కల్పించిన హక్కులను వారికి అందేలా జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. అవగాహన కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఏడి వి. కామరాజు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

భారత సంస్కృతికి ప్రతీక చేనేత వస్త్రాలు

చేనేత, వస్త్రాల కమిషనర్ రేఖారాణి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: భారత సంస్కృతి వైభవానికి చేనేత వస్త్రాలు ప్రతీకగా నిలుస్తాయని చేనేత, వస్త్రాల కమిషనర్ రేఖారాణి అన్నారు. విజయవాడ మాచవరంలోని వీవర్స్ సర్వీస్ సెంటర్‌లో జాతీయ చేనేత దినత్సోవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖావాణి మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవ వేడుక భారతదేశ సాంప్రదాయ చేనేత నేత కళ ప్రాముఖ్యతను గుర్తుచేసిందన్నారు. విజయవాడ వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాలైన, వీవర్ ముద్ర రుణం, నూలు సబ్సిడీ, స్కాలర్‌షిప్, అవార్డు గ్రహీతలకు ఆర్థిక సహాయం, సమర్థ్ శిక్షణలు మొదలైన వాటి గురించి సమాచారాన్ని వ్యాప్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం.నాగేశ్వరరావు, జి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పార్కులకు ప్రణాళికలు : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ: నగర ప్రజల అవసరాలకనుగుణంగా కొత్త పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ప్రకాశం బ్యారేజ్, కష్ణలంక, పటమట, పి సి ఆర్ జంక్షన్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో కమిషర్ గురువారం పరిశీలించారు.స్క్రాప్ పార్క్ ను సందర్శించి, పార్కులను అభివద్ధి చేయాలని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఆహ్లాదకరమైన పార్కులను ఏర్పాటు చేయాలని, తీమ్ పార్కుల నిర్మాణం కోసం ప్రణాళికను రూపొందించాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్ ని ఆదేశించారు.నగర పరిధిలోని రోడ్డు లలో గుంతలు లేకుండా చూసుకోవాలని, ప్యాచ్ వర్క్ ఎప్పటికప్పుడు వేస్తూ, గుంతలు లేని నగరంగా ఉంచాలని ఇంజనీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం పటమట లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఎల్లప్పుడూ అన్న క్యాంటీన్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, వ్యర్థ నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాధ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె. అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి. సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరెడ్డి, జె. శ్రీనివాస్, జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాలకష్ణ నాయక్, డాక్టర్ అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు, రేపటి సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల అరెస్టు గర్హనీయం : సిపిఎం, సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం విజయవాడలోని విద్యుత్ సౌధా వద్ద ఆందోళన సందర్భంగా విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుల అక్రమ అరెస్టులు, నిర్భంధాన్ని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఖండించింది. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభుత్వం ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిర్భంధాన్ని ఆపి కార్మికుల సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. రెండు దశాబ్ధాల నుండి విద్యుత్ సంస్థలోని వివిధ విభాగాలలో కాంట్రాక్ట్ కార్మికులుగా వేలాది మంది పనిచేస్తున్నారున్నారు. వారిని పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. వీరికి కనీసవేతనాలు, కార్మిక చట్టాలు కూడా అమలు చేయడంలేదన్నారు. ప్రతి రోజు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న వీరు ఇన్సూరెన్స్, మెడికల్ సౌకర్యం, పెయిడ్ హాలీడేస్, పనిభారం, ఎరియర్స్ చెల్లింపు తదితర సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విద్యుత్ శాఖామంత్రి, ప్రభుత్వ, సంస్థ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. దీంతో గత్యంతరం లేక ఆగస్ట్ 7న విద్యుత్ సౌధా వద్ద ఆందోళనకు పిలుపునిచ్చారన్నారు.. ఈ నేపధ్యంలో ప్రభుత్వం, అధికారులు చర్చించి పరిష్కారం చేయకుండా కార్మికులను బెదిరించడం, ఆందోళనకు హాజరు కాకుండా జిల్లాల్లో ఎక్కడికక్కడే నిర్బంధించడం, విజయవాడకు వచ్చిన వారిని వందలాది పోలీస్‌లను మోహరించి అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించడం అన్యాయమన్నారు. అరెస్ట్ చేసిన వారందరిని బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయడం, పీస్ రేట్ రద్దు, సమాన పనికి సమాన వేతనం అమలు వంటి ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని లేని పక్షంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడలోని విద్యుత్ సౌధ ధర్నా సందర్భంగా కార్మికులను, కార్మిక సంఘాల నేతలను అరెస్టులు చేయడం దుర్మార్గమని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా డి.వి.కృష్ణ అన్నారు. దశాబ్ధాల నుండి రకరకాల పనుల్లో కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని. వీరికి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఎండనకా, వానక పని చేస్తున్నారని, ప్రమాదాల్లో కాంట్రాక్టు కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఎన్నికల్లో కూటమి నేతలు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం మద్ధతు ఇస్తుందని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా కార్మికులను బెదిరించడం, ఆందోళనలో పాల్గొనకుండా జిల్లాల్లో ఎక్కడికక్కడే నిర్భందించడం, విజయవాడకు వచ్చిన వారిని వందలాది పోలీసులను మోహరించి అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించడం తగదన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారానికి కషిచేస్తుందని కూటమి నేతలు ఇచ్చిన హామీ గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.

ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలు గ్రామంలో ఆటోను ఢీకొని టాక్టర్ అదుపుతప్పి మునేట్లో పడిన ఘటనలో ఒకరు మృతిచెందగా ఇద్దరికీ స్వల్ప గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం దేచుపాలెం గ్రామానికి చెందిన పెరుమామిళ్లపల్లి రాజు (43) గత కొంతకాలంగా గ్రామానికి చెందిన రైతు దగ్గర ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మున్నేరు అవతలనున్న పంట పొలాలలో వ్యవసాయ పనులు ముగించుకుని కాజ్వే పైనుండి గ్రామంలోకి వస్తుండగా అనిగండ్లపాడు నుండి పెనుగంచిప్రోలుకు వస్తున్న ఆటోను తప్పించబోయి ట్రాక్టర్ మున్నేట్లో పడిపోయింది. డ్రైవర్ రాజు ప్రమాద స్థలంలోనే మృతిచెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న పాలాది వెంకటేశ్వర్లు, ళ బిట్ట తలసమ్మలకు గాయాలయ్యాయి. స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాడి రైతులకు చెక్కులు పంపిణీ

చెక్కులు అందజేస్తున్న చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు కస్టర్ పరిధిలోని లక్ష్మిపురం పాల శీతల కేంద్రంలో కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు గురువారం 177 గ్రామాల పాల ఉత్పత్తి కేంద్రాల కార్యదర్శులకు 2025 ఆర్థిక సంవత్సరానికి ధర వ్యత్యాసం కింద రూ.1.76. కోట్ల రూపాయల చెక్ లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ రైతులను ఆదుకునేందుకు అంకితభావంతో పని చేస్తుందన్నారు. ఈక్రమం లో ప్రభుత్వ పథకంలో భాగంగా సరఫరా చేసే సెక్స్ సార్టెడ్ సెమెన్ డోస్ కు ధర రూ.150 కాగా, ఉమ్మడి కష్ణా జిల్లాలో పాడి రైతులకు కేవలం రూ.50కి మాత్రమే అందించి, మిగిలిన రూ.100 సబ్సిడీ పై కష్ణా మిల్క్ యూనియన్ భరిస్తుంద న్నారు. పి 4 కార్యక్రమ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానమై ఉంటుందన్నారు. ముఖ్యమం త్రి ప్రతిపాదించి న పశువుల ఆసుపత్రులను అవనిగడ్డ పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామంలో మరియు నందిగామ పరిధిలోని మునగచెర్ల గ్రామంలో త్వరలోనే ప్రారంభిస్తునట్లు తెలిపారు. కష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతుల ఆరోగ్య పరిరక్షణకు చిన్న ఆవుటుపల్లిలో పిన్నమనేని స్పెషా లిటీ ఆసుపత్రి భాగస్వామ్యంతో కష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాడి రైతులకు తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు అందించా లని సంకల్పించామన్నారు. ఈకార్య క్రమంలో జిల్లా పాలవర్గ సభ్యులు బొట్టు రామ చంద్రరావు, జిల్లా ట్రస్ట్ సభ్యులు ముక్కు మాల విజయలక్ష్మి, ఫీడ్ కమిటీ సభ్యులు సూరయ్య, గద్దె రంగారావు, బోయ పాటి సుశీల, మేనేజర్ దిలీప్, అసిస్టెంట్ మేనేజర్లు ప్రసాద్, అనుదీప్, పరిసర ప్రాంత సంఘ అధ్యక్షులు సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరం: హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకులపాడు పాల ఉత్పత్తి దారులు పరస్పర సహాయక సహకార సంఘం నందు 61 మంది పాడి రైతులకు గాను 90,030 రూపాయలు 2025-26 ఆర్థిక సంవత్సరం కు గాను మొదటి విడత నాలుగు నెలల బోనస్ ను చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతులమీదుగా గురువారం రాత్రి పంపిణీ చేయటం జరిగింది . ఈ నాలుగు నెలలలో కాకులపాడు గ్రామం నందు రోజుకు 46 లీటర్లు పాలను పోసి చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు గారు ప్రథమ స్థానంలో ఉన్నారు. అంతేకాక 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలో రోజుకు 63 లీటర్లు పాలను సంఘమునకు సరఫరా చేసి ప్రథమ స్థానంలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తిదారులు, వేతన కార్యదర్శి, సూపర్వైజర్ పాల్గొన్నారు.

పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి మండలంలో 12 సొసైటీలకు తొమ్మిది మంది సొసైటీ అధ్యక్షులను నియమించారు. డబ్బాగుపల్లి సొసైటీ అధ్యక్షులుగా పెంటేల శ్రీనివాసరావు, లింగాల తొండపు జనార్ధన్‌రావు, మంగోల్లు బొల్లం పురుషోత్తం, కన్నివేడు కర్నాటి శంకర్రావు, వత్సవాయి నెల్లూరు శ్రీనివాసరావు, వేమవరం ఏపూరి నాగ శ్రీనివాసరావు, భీమవరం దయతుల్లా, మక్కపేట సత్తి బేతోలు, గోపినేనిపాలెం గింజుపల్లి వీరబాబులను నియమించారు. పెనుగంచిప్రోలు మండలంలో ఆరు పిఎసిఎస్ సొసైటీల అధ్యక్షులను నియమించారు. తోటచర్ల వేముల వెంకటేశ్వరరావు, గుమ్మడిదూరు పొందూరి నాగేశ్వరరావు, ముండ్లపాడు ఉమ్మినేని పుల్లారావు, నవపేట చింత వెంకటేశ్వరరావు, కర్ల వెంకటనారాయణ, కొనకంచి నెట్టెం దుర్గ భవానిలను నియమించారు.

సామ్‌సంగ్ ఫోల్డబుల్ ఫోన్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సామ్‌సంగ్ ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ అపూర్వమైన ఆదరణను పొందాయని శాంసంగ్ రీజినల్ ఇంచార్జి జె.బి.పార్క్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్లోని అన్ని స్టోర్‌లలో స్టాక్ కూడా అయిపోయిందని అన్నారు. జూలై 9న ఈ ఫోన్లను విడుదల చేసిన తరువాత మొదటి 48 గంటల్లోనే 2.1 లక్షలకు పైగా ప్రీ-ఆర్డర్‌లను సామ్‌సంగ్ అందుకుందని తెలిపారు. అద్భుతమైన అమ్మకాల నేపథ్యంలో, అపూర్వ అవకాశాలు కలిగిన కీలకమైన వ్యూహాత్మక మార్కెట్ నిలుస్తుందని సామ్‌సంగ్ సీఈఓ జెబి పార్క్ అన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఏ

రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : అభివద్ధి పథంలో గుడివాడ మరింత ముందుకు దూసుకుపోతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గురువారం స్థానిక 2,3 వార్డులలో రూ.4 కోట్ల స్పెషల్ గ్రాంట్ నిధులతో నిర్మించనున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిపాలనలో కుప్పం టౌన్ తర్వాత గుడివాడకు మాత్రమే 10 కోట్ల స్పెషల్ నిధులు సీఎం చంద్రబాబు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో ధనియాల పేట, న్యూ ఇందిరా నగర్, వాంబే కాలనీలలో ఆరు కోట్ల నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, ఆర్‌డివో బాల సుబ్రమణ్యం, మున్సిపల్ కమీషనర్ మనోహర్, స్టేడి యం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ యార్లగడ్డ

ప్రయాణీకుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయండి : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : ఈ నెల 15వ తేదీ నుండి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నందున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ వసతి ముందస్తు ఏర్పాట్ల పై గన్నవరం డిపో మేనేజర్, సూపర్వైజర్లతో గురువారం సాయంత్రం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ బస్టాండ్, బస్ స్టాప్ ల్లో ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా తగినన్ని బెంచ్ లు ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించడంతోపాటు, తగిన విధంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ రూట్లో తిరుగుతున్న బస్సులను ఫిట్నెస్ పరీక్షలు చేయించి, దారిలో బస్సులు ఆగిపోకుండా చూడాలన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు : తాను పదవీ విరమణ చేశాను కానీ.. పెదవీ విరమణ చేయలేదని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం జరిగిన గ్రాడ్యుకేషన్ డే సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రపంచంలో నేడు దేశం వేగవంతంగా అభివద్ధి చెందుతుందని, ప్రపంచ ఆర్థిక అభివద్ధిలో నాలుగో స్థానంలో ఉన్నామని, త్వరలోనే మూడో స్థానానికి చేరుతామన్నారు. కొన్ని అగ్ర దేశాల బెదిరింపుల కు భయపడేది లేదని, స్వాతంత్ర్యం వచ్చాక మన తెలివి తేటలతో మనం సొంతంగా ఎదిగామని, 75 యేళ్ల స్వాతంత్ర్య భారతావనిలో ఉన్న నేటి తరం అంతా మన దేశ అభివద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. భారతదేశం ఎప్పుడూ ఏదేశం మీద దండయాత్ర చేయలేదని, మన మూలాలు దెబ్బ తీయడానికి గతంలో చాలా కుట్రలు చేశారని, మన సంస్కతి ని నిర్వీర్యం చేయాలని చూసిన అన్నీ తట్టుకుని నిలదొక్కుకుని నేడు నిలబడ్డామన్నారు. పని అయినా కష్టం తో కాదు .. ఇష్టం తో చేస్తే.. కలలు సాకారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరుఎంఎల్ఏ కామినేని శ్రీనివాసరావు, కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, డైరెక్టర్ సుంకర అనిల్, ప్రిన్సిపాల్ కే జి ఎస్ ఎస్ వి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

అంగన్వాడీ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరిముల్లా తెలిపారు. ప్రాజెక్ట్ అధ్యక్షురాలిగా నిర్మల జ్యోతి, కార్యదర్శిగా ఏ నాగమణి, కోశాధికారిగా గాదే సుశీల లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే క్లస్టర్ లీడర్లుగా అవనిగడ్డ మండలానికి మద్దాల రాణి, ఎం కాశీ, హంస పావనీలను ఎన్నుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన క్లస్టర్ లీడర్లను ఎన్నుకున్నట్లు కరిముల్లా తెలిపారు.

విద్యార్థులకు పలకలు బహూకరణ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వమండలం కూచిపూడి ఎంపీ ఎలిమెంటరీ (రెగ్యులర్) పాఠశాలలో గురువారం1,2 తరగతుల విద్యార్థులకు పలకలు, బలపాలు బహుకరించారు. మొన్నటి తరం ఉపాధ్యాయులు సోమయాజుల అనంతరామయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సోమయాజుల మురళీకష్ణ వితరణతో అందించిన ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థచైర్మన్ పిట్టు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తాళ్లూరి మోహన్ కుమార్,డైరెక్టర్లు పాగోలు రమేష్ బాబు, మీర్జా హాసన్ ఆలీ పాఠశాల(మొవ్వ క్లస్టర్ టీచర్) ఉపాధ్యాయురాలు(ఇన్చార్జ్) మమత పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే యూనియన్ పరంగా సంఘటితం కావాలని మచిలీపట్నం మండల సిఐటియు కన్వీనర్ చిరువోలు జయరావు పేర్కొన్నారు. మచిలీపట్నం బుట్టాయిపేట సిఐటియు కార్యాలయంలో గురువారం సాయంత్రం మండల కమిటీ సమావేశం జరిగింది. మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు పొన్నూరు లక్ష్మీ దివ్యవాణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ఇస్కాన్ లాంటి సంస్థలకు ప్రభుత్వం అప్పగించాలని చేస్తున్న ప్రయత్నాలను ఆందోళన ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మచిలీపట్నం చుట్టుపక్కల ప్రాంతాల్లో పాఠశాలలో వంట ఏజెన్సీ నడుపుతున్న మహిళలు యూనియన్ లో సభ్యత్వాలు తీసుకున్నారు.

నూతన కమిటీ

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల జనరల్ బాడీ సమావేశం జి కాంతారావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు బంటుమిల్లి మండల కన్వీనర్ మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌లపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, వారి ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయాలన్నారు. అనంతరం ఫీల్డ్అసిస్టెంట్ల మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నడకుదుటి నరేంద్ర, కార్యదర్శిగా వైభోగేశ్వరరావు, ట్రెజరర్‌గా గంట రాజేశ్వరిని, ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహిళా టెక్నీషియన్ కేటాయింపు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలలో 2డి ఎకో పరీక్షలు విభాగంలో మహిళా టెక్నీషియను ను డిప్యుటేషన్‌పై నియమించారు. వైద్య విద్య సహాయ సంచాలకుల ఆదేశాల మేరకు కార్డియాలజీ స్కానింగ్ విభాగంలో విజయవాడ ప్రభుత్వ వైద్య శాలలో పనిచేస్తున్న మహిళా టెక్నీషియన్‌ను ప్రతి బుధవారం, గురువారం మచిలీపట్నంలో పనిచేసే విధంగా డిప్యూటేషన్‌పై పంపినట్లు జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరిండెండెంట్ ఆశలత గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

చెక్కు అందిస్తున్న ఎంఎల్ఏ వర్ల కుమార్ రాజా

సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-పామర్రు : రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో తోట్లవల్లూరు మండలం చాగంటిపాడు కు చెందిన మర్రి రెడ్డి వెంకటరెడ్డికి 69,800 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 13 నెలల్లో పామరు నియోజకవర్గంలో 350 మందికి చెక్కులను లబ్ధిదారులకు అందిం చామన్నారు. పామర్రు మార్కెట్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి చాట్ల పెద్దరమేష్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగ కార్యక్రమం మండల పరిధిలోని యార్లగడ్డ 54, 55వ బూత్‌లలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం యొక్క సుపరిపాలన లక్ష్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, పిఎసిఎస్ చైర్మన్ పెద్ద బోయిన హరినాథ్, యార ్లగడ్డ గ్రామ టిడిపి అధ్యక్షులు తొట్టెంపూడి శివ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

జిమ్ ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : వ్యాయామంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులు కావాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లిలోని ఎన్టీఆర్ గ్రామ పంచాయతీ పార్కులో శ్రీమంతు క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యం కోసం పారిశ్రామికవేత్త నాయుడు శ్రీధర్ (బుజ్జి) రూ.4 లక్షలు, ప్రముఖులు నాదెళ్ల పూర్ణచంద్రరావు, వేమూరి కష్ణారావు, మాలెంపాటి కష్ణ, పాలడుగు రత్నకుమార్ ఏర్పాటుచేసిన నూతన ఓపెన్ జిమ్‌ను గురువారం బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. శ్రీమంతు క్లబ్ గౌరవ అధ్యక్షులు వీరమాచినేని భవాని ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో స్వచ్ఛ సుందర చల్లపల్లి డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ టీ.పద్మావతి, సీఐ కే.ఈశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ పాల్గొన్నారు.

దుకాణాలు తొలగించవద్దని వినతి : చల్లపల్లి, నగడదురు రోడ్డు మార్గంలో చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న చిరువ్యాపారులకు న్యాయం చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో బుద్ధప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. దుకాణాలు తొలగిస్తే చిరు వ్యాపారులు ఆర్థికంగా ఇబ్బందులుపడతారని, కుటుంబ సభ్యులు ఉపాధి కోల్పోతారని దుకాణాలు తొలగించవద్దని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, నాయకులు మహ్మద్ కరిముల్లా, నంద్యాల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో ఆహార కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు/పామర్రు/ మచిలీపట్నం రూరల్ : ఉయ్యూరు, పామర్రు, పెడనలోని పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలను రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి గురువారం తనిఖీలు చేశారు. ఉయ్యూరులోని రాజేంద్ర నగర్‌లోని బాలుర గిరిజన సంక్షేమ వసతి గహ పాఠశాలతో పాటు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు. తొలుత ఆయన గిరిజన సంక్షేమ వసతి గృహ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం ఆయన వసతి గహంలో వంట గది, స్టోర్ రూమ్ లను పరిశీలించి, విద్యార్థులకు సిద్ధం చేసిన అల్పాహారాన్ని రుచి చూశారు. అలాగే పామర్రులో వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంను తనిఖీ చేశారు. అక్కడ వినూను రికార్డులను పరిశీలించి అదనంగా ఉన్న 17 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించారు. వాటిని సంబంధిత అధికారులకు అప్పచెప్పాలన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రం, కంచర్లవానిపురం అంగన్వాడి కేంద్రం, జుజువరం ప్రైమరీ స్కూల్లో భోజన వసతులు, పామర్రులో యడ్ల అప్పారావు నిర్వహిస్తున్న ఉచిత రేషన్ పంపిణీ కేంద్రం సందర్శించి తనిఖీ చేశారు.అలాగే పెడన పట్టణం 14వ వార్డులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బంగ్లా స్కూల్), అదేవిధంగా బల్లిపర్రులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, కళాశాల, పెడన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేశారు. పాఠశాలల్లో వంట గదులు, ఆహార పదార్థాల ముడి సరుకులు నిల్వ గది, సంబంధిత రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు.

ఉయ్యూరులో భోజనం పరిశీలిస్తున్న ప్రతాప్‌రెడ్డి

పిల్లల కడుపుకొట్టొద్దు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వసతి గహ విద్యార్థులకు అందించే భోజనంలో అధికారులు ఎవరూ కక్కుర్తి పడద్దని సిహెచ్ విజయ ప్రతాప్‌రెడ్డి సూచించారు. రెండు రోజుల పాటు కృష్ణా జిల్లాలో పర్య టించిన ఆయన గురువారం మచిలీపట్నం రహదారుల భావనల శాఖ అతిథి గహానికి చేరుకున్నారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ రెండు రోజుల పర్యటనలో వసతి గహాల్లో అందించే మెనూ లో చిన్నచిన్న లోపాలు గుర్తించినట్లు తెలిపారు. ఒక్కో విద్యార్థికి నూట యాభై ఏడున్నర గ్రాములు చికెన్ అందించాల్సి ఉండగా వంద గ్రాములు మాత్రమే పెడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంలో అధికారులు, వార్డెన్ లు పిల్లలు కడుపులు కొట్టవద్దని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా నిబంధనల ప్రకారం నడుచుకోకపోతే వాట్సప్ 9490551117 నెంబర్ కు సమాచారం అందించాలని సూచించారు.

శ్రీకృష్ణదేవరాయలు జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దక్షిణాది రాష్ట్రాలలో సుపరిపాలన అందించిన విజయనగర సామ్రాజ్యాధీశ్వరుడు శ్రీకష్ణదేవరాయలు జీవితం స్ఫూర్తిదాయకమని జనసేన నాయకులు సామినేని ఉదయభాను, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ అన్నారు. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకష్ణదేవరాయలు 516వ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని రాయల సేన పోరుమామిళ్ల ఈశ్వర్ ఆధ్వర్యంలో కృష్ణ తీరాన ఉన్న శ్రీకష్ణదేవరాయల విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే స్వామినేని ఉదయభాను, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్, ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీకష్ణదేవరాయలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను, ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ సాహితి సమరాంగణ చక్రవర్తిగా దక్షిణాది రాష్ట్రాలను పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు ఎన్నో ఆలయాలు నిర్మించారని, ఆయన పాలనలో ప్రజలు సిరిసంపదలతో తులతూగారని కొనియాడారు. మెరుగైన పాలనతో పాటు అష్టదిగ్గజాలను పోషించి కళాపోషకుడిగా పేరుగాంచారని కీర్తించారు. ప్రజల హదయాల్లో శ్రీకృష్ణదేవరాయలకు చెక్కుచెదరని స్థానం ఉందని, ఆయన మరపురాని గొప్ప చక్రవర్తి అని వారు కొనియాడారు. రాజ్యపాలనతో పాటుగా ప్రజా సంక్షేమాన్ని కూడా దష్టిలో పెట్టుకొని శ్రీకృష్ణదేవరాయలు సుపరిపాలన సాగించారని చెప్పారు. ప్రభుత్వం శ్రీకష్ణదేవరాయలు వర్ధంతి ,జయంతి ,పట్టాభిషేకం మహోత్సవాలను అధికారికంగా

నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీకష్ణదేవరాయల స్ఫూర్తితో సుపరిపాలన అందించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు అమ్మిశెట్టి వాసు, చందు జనార్ధన్, తిరుపతి సురేష్ అనూష దంపతులు, రామాయణపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయిలో...

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు గురువారం తల్లిపాల వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రజని తల్లిపాల విశిష్టత గురించి, గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కలిగించారు. పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా పెరగాలని, తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సువర్ణ, టాటా ట్రస్ట్ కో ఆర్డినేటర్ మాధురి పాల్గొన్నారు. **వత్సవాయి:** చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు తల్లిపాల వారోత్సవాల ముగింపు సమావేశం మండల కేంద్రమైన వత్సవాయిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అరిసద మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి, గర్భిణీలకు బాలింతలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి భూక్య సీతమ్మ, సూపర్వైజర్ బీబీ జానీ, కుమారి పాల్గొన్నారు.

జడ్జికి సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.వందనను నందిగామ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాడేపల్లి కాంతారావు, బార్ ఎగ్జిక్యూటివ్ సీనియర్ సభ్యులు చావాలి సాంబశివరావు, 16వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీ కాట్రా సత్యనారాయణ, మాజీ ఏపీపీ ఈశ్వర ప్రగడ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: కేతవీరునిపాడు గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్తులకు వివరించారు.

విద్యుత్ భారాలపై నిరసన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: స్మార్ట్‌మీటర్లు, విద్యుత్ భారాలు రద్దు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం 50వ డివిజన్ మహంతిపురం ఖాదర్ వీధిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బోయి సత్యబాబు, 50వ డివిజన్ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి నేడు మరిన్ని భారాలు మోపుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి అని చెప్పిన నారా లోకేష్ నేడు అదే స్మార్ట్ మీటర్లు బలవంతంగా బిగిస్తున్నారన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో ప్రజా ఆందోళనలు, ప్రత్యక్ష పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర

నాయకులు కే సూరిబాబు, ఎస్ కే సలీం, ఐద్వా నాయకులు కొండమ్మ, రవణమ్మ, ప్యారి, నూరి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఆభరణాలు బహూకరణ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి గురువారం విజయవాడ బెంజ్ సర్కిల్‌కు చెందిన పోసాని ప్రసాదరావు బంగారు ఆభరణాలను సమర్పించారు. అమ్మవారికి 30 గ్రాముల బరువు కలిగిన ముక్కుపుడక, బొట్టు, నత్తు వంటి మూడు బంగారు ఆభరణాలను దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం కల్పించి ప్రసాదాలను అందజేశారు.

ఆరోగ్య బీమాలో మణిపాల్ సిగ్నాకు గుర్తింపు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రముఖ స్వతంత్ర ఆరోగ్య బీమా సంస్థలలో ఒకటైన మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్ సిగ్నా సర్వాకు ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది అని సంస్థ ఆపరేటింగ్ ఆఫీసర్ శశాంక్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సర్వా అనేది ఒక సమగ్ర ఆరోగ్య బీమా ఆఫర్,అని, ఇది మెట్రోలలో లేదా టైర్ 3 , టైర్ 4 నగరాల్లోని ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడిందని తెలిపారు. మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సప్నా దేశాయ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వారి ఆర్థిక లేదా ఆరోగ్య ప్రయాణంలో ఎక్కడ ఉన్నా, సేవలు అందించనున్నట్లు తెలిపారు.మణిపాల్ సిగ్నా సర్వా విభిన్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి రూపొందించిన మూడు విభిన్న ప్లాన్ ఎంపికలను అందిస్తుందన్నారు. మణిపాల్ సిగ్నా సర్వా ఉత్తమ్ అనంత్ ప్రయోజనంతో అనుకూలీకరించదగిన ప్లాన్‌ను కలిగి ఉందన్నారు. ఇది అనంతమైన కవరేజీని అందిస్తుందని ఇది జీవితంలోని అత్యంత క్లిష్టమైన ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి వినియోగదారులకు స్వేచ్ఛను అందిస్తుందని తెలిపారు.

లింగాల కాజ్‌వే ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి: రూ.2 కోట్లతో పునర్నిర్మించిన లింగాల కాజ్‌వేను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాలను అనుసంధానించే ప్రధాన మార్గమైన లింగాల కాజ్ వే గతేడాది సెప్టెంబరు నెలలో మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల ధాటికి పూర్తిగా దెబ్బతిందన్నారు. పునర్నిర్మాణానికి ఆర్ అండ్ బి అధికారులతో చర్చలు జరిపి ప్రభుత్వం నుంచి రూ.2 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోలి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, వడ్లమూడి రాంబాబు, తొండపు జగన్మోహన్రావు, లింగాల సర్పంచ్ చల్ల విజయకుమారి, ఎంపీటీసీ వేముల శివ, మల్లెల శివప్రసాద్, పెద్ది రామారావు, దోప్పలపూడి బ్రహ్మ రావు, యానాల గోపీచంద్, చిట్టూరి రమేష్, చావ నాగేశ్వరరావు, చిట్టూరి సుభాష్, మన్నె నారాయణ రావు, ఆవుల రామారావు, కిలారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లింగాల కాజ్‌వేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

నేటి నుంచి మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 21, 22, 23, 24 వార్డులలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు అధునాతన సంచార వైద్యశాల ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో నేత్ర, దంత పరీక్షలతో పాటు షుగరు, బిపి, రక్త పరీక్షలు, ఈసీజీ, ఎక్రే తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు జనార్ధన్ తెలిపారు.

చెత్త సంపద కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-వీరులపాడు మండలంలోని జుజ్జూరు గ్రామంలో విజయవాడ డివిజన్ పంచాయతీ అధికారి రాఘవన్ గురువారం

చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుండి చెత్త సేకరించే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రజలు వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా గ్రామపంచాయతీ సిబ్బంది సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలని దాని ద్వారా వచ్చే ఆదాయం గ్రామపంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెట్టాలని కోరారు. గ్రామంలో ఇంటి కొలత పనులు పరిశీలించి గ్రామంలో ప్రతి ఇంటిని కొలతలు సేకరించి గ్రామపంచాయతీలో భద్రపరచాలని ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ మీర్జావలి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

నగరంలో పెరుగుతున్న చెత్త సేకరణతో ప్రతి రోజు పని భారం పెరిగి కార్మికులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నదని ఏఐటీయూసీ నాయకులు తాడి పైడియ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా అన్నారు. గురువారం గొల్లపాలెం గట్టు వద్ద ఉన్న 50 డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య కార్మికుల మీద పని భారం రోజురోజుకు పెరిగిపోతుందని, పని పూర్తయ్యేంతవరకు కూడా ఎక్కువ పనిగంటలు పని చేయించి కార్మికుల శ్రమను దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. తక్షణం కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ చలం, తుపాకుల ప్రతాప్, తుపాకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.